ద్రాక్షారామములోని భీమేశ్వరస్వామి అనుగ్రహముతో
భీమకవి అను స్వామి రచించిన

భీమ కవి ప్రశ్నలు

(అనుభవరీత్యా నిర్ధారణ చేయబడినది)

గ్రంధకర్త : కీ॥శే॥ చల్లా లక్ష్మీనరసింహ శాస్త్రి గారు   సంస్కరణ కర్త : కీ॥శే॥ చల్లా మాధవ శాస్త్రి గారు

సెల్: 9246411614   ఫోన్: 08672-226828
పబ్లిషర్స్ : శ్రీ లక్ష్మీ నరసింహా ప్రెస్
చల్లావారి ప్రెస్, బచ్చుపేట, మచిలీపట్నం - 521 001

ib
KACHARAGADLA

భీమకవిప్రశ్నలు
అను
ప్రశ్న రత్న మాల

(ఫలితములతో)

గ్రంథకర్త కీ॥శే॥ చల్లా లక్ష్మీనరసింహశాస్త్రిగారు
సంస్కరణకర్త కీ॥శే॥ చల్లా మాధవశాస్త్రిగారు

పబ్లిషర్స్ ---- శ్రీలక్ష్మీనరసింహాప్రెస్, మచిలీపట్టణం.
ఫోన్- 08672 226828
డిస్ట్రిబ్యూటర్స్ ---- కృష్ణాఏజెన్సీస్, విజయవాడ.
సెల్ 9246411614, 9581045020

రిజిష్టర్డ్‌కాపీరైట్ 2019

వెల రూ. 30-00

ib
KACHARAGADLA
COMPANY

పీఠిక

ఈ ప్రశ్నోత్తరవులు భీమకవి తమ అంత్యకాలమున నిర్మించినట్లుగా దెలియుచున్నది. ఇప్పటికి బహు సం॥ముల క్రిందటివారుగా చెప్పబడినది. వీరితల్లి చిన్నతనముననే వైధవ్యమొందెను. ఆమె ఒక శివరాత్రి దినంబున బంధువులతో కలిసి ద్రాక్షారామమున నెలకొన్న భీమేశ్వరస్వామి దర్శనార్థమై వెళ్లి అనన్యభక్తితో స్వామినారాధించి అజ్ఞానమున నీవంటి కొడుకును నాకనుగ్రహింపమని ప్రార్థించగా స్వామియే ఆమెగర్భమున ఉద్భవించెనా అనునట్లుగా పుట్టి భీమన పేరువహించియుండెనట. బాల్యమున తోటిబాలురు గోళకుడని పరిహాసించుటచే భీమేశ్వరస్వామి నుపాసించి సకల విద్యలు అచిరకాలముననే గ్రహించి తానాడినది పాడినది నిజమగునట్లుగా వరములబొంది అనేక యుద్ధ్రంథములు రచించి కవి

బిరుదము పొందిరని తెలియుచున్నది. వీరొనరించిన మహాద్భుతకార్యము లనిక్కడ పొగడదగిన సమయముకాదు.

వీరికాలమున ఆర్తులు దర్శించి తమతమ కోరికలు నెరవేరునాయయని ప్రశ్నించుచుండ వారలకు సమాధానములనొసంగుచు విసిగి దీనియందు చెప్పబడిన శ్లోకములు వారి అనుభవరీత్యా నిర్ధారణచేసి మానవుల కొసంగుచూ ....

క ॥ రవి చంద్రులు గతిదప్పిన
లవలేశముదప్పిపోదు నావచనంబుల్
భువి కలిమనుజులకెల్లను
శివ వాక్యము లివియగాక చింతింపంగన్ ॥

అను శపథమును జోడించి గ్రహఫలములు వచించిరి.

ib
KACHARAGADLA
COMPANY

విషయసూచిక ---- పేజినెం.
రవి రవి చంద్రుడు ---- 14
రవి చంద్రుడు రవి ---- 14
రవి కుజుడు రాహువు ---- 15
రవి బుధుడు శని ---- 15
రవి గురుడు శుక్రుడు ---- 16
రవి శుక్రుడు గురుడు ---- 16
రవి శని బుధుడు ---- 17
రవి రాహువు కుజుడు ---- 17
చంద్రుడు రవి రవి ---- 18
చంద్రుడు చంద్రుడు రాహువు ---- 18
చంద్రుడు కుజుడు శని ---- 19

ib KACHARAGADLA COMPANY

విషయములు	పేజినెం.
చంద్రుడు బుధుడు శుక్రుడు	19
చంద్రుడు గురుడు గురుడు	20
చంద్రుడు శుక్రుడు బుధుడు	20
చంద్రుడు శని కుజుడు	21
చంద్రుడు రాహువు చంద్రుడు	21
కుజుడు రవి రాహువు	22
కుజుడు చంద్రుడు శని	22
కుజుడు కుజుడు శుక్రుడు	23
కుజుడు బుధుడు గురుడు	23
కుజుడు గురుడు బుధుడు	24
కుజుడు శుక్రుడు కుజుడు	24

ib KACHARAGADLA COMPANY

విషయములు	పేజినెం.
కుజుడు శని చంద్రుడు	24
కుజుడు రాహువు రవి	25
బుధుడు రవి శని	25
బుధుడు చంద్రుడు శుక్రుడు	26
బుధుడు కుజుడు గురుడు	26
బుధుడు బుధుడు బుధుడు	27
బుధుడు గురుడు కుజుడు	27
బుధుడు శుక్రుడు చంద్రుడు	27
బుధుడు శని రవి	28
బుధుడు రాహువు రాహువు	28
గురుడు రవి శుక్రుడు	29

ib KACHARAGADLA COMPANY

విషయములు	పేజినెం.
గురుడు చంద్రుడు గురుడు	29
గురుడు కుజుడు బుధుడు	30
గురుడు బుధుడు కుజుడు	30
గురుడు గురుడు చంద్రుడు	31
గురుడు శుక్రుడు రవి	31
గురుడు శని రాహువు	32
గురుడు రాహువు శని	32
శుక్రుడు రవి గురుడు	33
శుక్రుడు చంద్రుడు బుధుడు	33
శుక్రుడు బుధుడు చంద్రుడు	34
శుక్రుడు కుజుడు కుజుడు	34

ib
KACHARAGADLA
COMPANY

విషయములు ---------- పేజినెం.
శుక్రుడు గురుడు రవి ---------- 35
శుక్రుడు శుక్రుడు రాహువు ---------- 35
శుక్రుడు శని శని ---------- 35
శుక్రుడు రాహువు శుక్రుడు ---------- 36
శని రవి బుధుడు ---------- 36
శని చంద్రుడు కుజుడు ---------- 37
శని కుజుడు చంద్రుడు ---------- 37
శని బుధుడు రవి ---------- 38
శని గురుడు రాహువు ---------- 38
శని శుక్రుడు శని ---------- 39
శని శని శుక్రుడు ---------- 39

ib
KACHARAGADLA
COMPANY

విషయములు — పేజినెం.

శని రాహువు గురుడు ---------- 40
రాహువు రవి కుజుడు ---------- 40
రాహువు చంద్రుడు చంద్రుడు ---------- 41
రాహువు కుజుడు రవి ---------- 41
రాహువు బుధుడు రాహువు ---------- 42
రాహువు గురుడు శని ---------- 42
రాహువు శుక్రుడు శుక్రుడు ---------- 43
రాహువు శని గురుడు ---------- 43
రాహువు రాహువు బుధుడు ---------- 44

----

ib KACHARAGADLA COMPANY

ప్రశ్నచూచెడు క్రమము

శ్లో ॥ అష్టోత్తరశతంమద్ధ్యే పృచ్ఛకోప్రధమంలిఖేత్ । అష్టభిర్హరతే భాగం శేషోగ్రహా ఇతి స్మృత: ॥

తా ॥ దైవజ్ఞుడు ప్రశ్ననడుగవచ్చిన వానిని నూటయెనిమిదింటిలో ఏదైనా ఒకసంఖ్యను చెప్పమని పిమ్మట వానిచే చెప్పబడిన సంఖ్యను ఎనిమిదింట భాగింపగా వచ్చిన శేషము గ్రహసంఖ్యగా తెలిసికొనవలయును.

శ్లో ॥ పృచ్ఛకస్తుపునసంఖ్యాం యధేచ్ఛంవిలిఖేత్తత: । అష్టభిశ్చహరేచ్ఛేషో గ్రహ ఇత్యేవ నిశ్చయ: ॥

తా ॥ తిరిగి దైవజ్ఞుడు మరియొక సంఖ్యనడుగగా పూర్వము చెప్పిన సంఖ్యను 108లో తీసివేయగా మిగిలిన సంఖ్యలో నడిగి దానిని 8చే భాగించి మిగిలిన శేషమును పూర్వమువలెనే గ్రహసంఖ్యగా నెంచవలయును.

శ్లో ॥ ప్రథమేచ ద్వితీయాయాం సంఖ్యాయాంయద్యదాగతం । ఉక్త సంఖ్యైర్మేళయిత్వా అష్టోత్తర శతేత్యజేత్ ॥ ఏవం కృతేన యచ్ఛేషం అష్టభిర్విభజేత్తత:। తచ్ఛేషం గ్రహసంఖ్యేతిజానీయాద్బుద్ధిమాన్నర: ॥

తా ॥ రెండు పర్యాయములు చెప్పిన సంఖ్యలను కలిపి 108లో తీసివేయగా వచ్చిన సంఖ్యను 8చే భాగించి మిగిలిన శేషము గ్రహసంఖ్యగా నెంచవలయును.

శ్లో ॥ ప్రథమాయాంచ సంఖ్యాయాం విభాగే అష్టభి:కృతే । యచ్ఛేషం చతదే కత్ర విలిఖేత్సర్వదా నర: ॥ ద్వితీయాయాతథైవస్యాత్తదధోవిలిఖేత్తదా । తృతీయాయాంచ యల్లబ్ధం తదధోవిలిఖేత్తదా ॥ ఏతాని త్రీణి సంఖ్యాని తత్తస్యానంతరం లిఖేత్ । తత్సంఖ్యా పూర్వకం దృష్ట్వా ఫలాన్యస్య వినిర్దిశేత్॥

తా ॥ మొదటి సంఖ్యను 8చే భాగించగా వచ్చిన శేషము ఒకచోటనుంచి రెండవసంఖ్యను భాగించగా వచ్చిన శేషమును దాని

తర్వాత నుంచి మూడవసంఖ్యను భాగించగా వచ్చిన శేషమును దాని తర్వాత నుంచి ఈ మూడుసంఖ్యలను వరుసగానుంచిన సంఖ్యా ప్రకారము దిగువ కనుపరచబోవు సంఖ్యలననుసరించి శుభాశుభ ఫలములను విమర్శించి చెప్పవలయును.

ఇందుకు ఉదాహరణ ఎట్లనిన - ప్రశ్న అడుగ వచ్చినవాడు 84ను చెప్పెను. దానిని 8చే భాగింపగా 4 మిగులును. దానిని ఒకచోట ఉంచుకొనవలెను, తిరిగి మరియొక సంఖ్యను అనగా 108 లో 84 తీసివేయుగా 24 మిగులును దానిలోనే చెప్పమనగా 23 సంఖ్యను చెప్పెననుకొందాము, దానిని 8చే భాగింపగా 7 మిగులును. ఆ సంఖ్యను పూర్వము మిగిలిన 4 ప్రక్క ఉంచవలెను. తిరిగి ఈ రెండు పర్యాయములు చెప్పిన సంఖ్యలను మొత్తము చేయుగా 107 వచ్చును. ఈసంఖ్య 108లో తీసివేయుగా 1 మిగులును. దానిని పూర్వపు అంకెల ప్రక్క ఉంచగా 4-7-1

అగును. కాబట్టి ముందు చెప్పబోవు సంఖ్యలననుసరించిన శ్లోకములను చూచి ఫలాఫలములను చెప్పవలయును. అనగా ప్రశ్న చేసిన సంఖ్యల వలన ఎంత సంఖ్య వచ్చునో ఆసంఖ్య అనుసరించిన శ్లోకఫలములను చెప్పవలెను.

మరియొక ఉదాహరణము

శ్రీముఖ సం॥ ఆశ్వీయుజశుక్ల 4 స్థిరవారం రోజున ఒకపృచ్ఛకుడు ప్రశ్నకు వచ్చెను. మొదట (7) సంఖ్యను పలికెను. అదివ్రాసికొని పిమ్మట (8) బిందువులలో ఒక సంఖ్య చెప్పమనిన (5) చెప్పెను. అదివ్రాసికొని మొదటిసంఖ్యను రెండు సంఖ్యను మొత్తం చేసి (108)లో తీసివేయగా మిగిలిన సంఖ్య (96) దానిని (8) చే భాగించి శేషము (0) నిలిచెను. గనుక సున్నావచ్చినచోట 8గాఎంచుకొని ఫలముచెప్పదగును. మొదట తాకినది (7) రెండవదఫా (5) మూడవది (8) (7-5-8) దీనికిఫలితం

శ్లో ॥ మందజీవభుజంగేషు పుత్రలాభోధనాగమః । యోషిత్సంగంచ లభతే క్షీరసాగర దర్శనాత్ ॥

తా ॥ ఈ ప్రశ్నకు శని - గురుడు - రాహువులు వచ్చినందున పుత్రలాభము, ధనాగమము, క్షీరసముద్రము చూచిన సంతోషమెటులనుండునో అదేప్రకారముగా ఈప్రశ్నకు ఫలం చెప్పదగునని భీమకవి చెప్పెను. ఇదే ప్రకారం ఈ ప్రశ్నలకు ఫలములను చెప్పదగును.

ర ర చం

శ్లో ॥ ఆదిత్యోర్కసుధాంశుశ్చే ద్విజయశ్శ్రీ సమాగత: । ఈప్సితం సుఖసంపత్తి: పుత్రలాభో భవేత్త 1-1- 2

తా ॥ సూర్యుడు, చంద్రుడు అనుగ్రహములు వచ్చెనేని విజయము, ఐశ్వర్యలాభం, మనోరథసిద్ధి, సుఖప్రాప్తి, పుత్రలాభం కలుగునని చెప్పవలయునని భీమకవి చెప్పెను.

ర చం ర

శ్లో ॥ అర్క చంద్రస్తథాభాను ర్విదేశగమనం భవేత్ । బంధువర్గజనైర్ద్వేషో క్లేశాత్కార్యంచ సిద్ధ్యతి ॥ 1-2-3

తా ॥ రవి - చంద్ర - రవులు చెప్పెనేని పరదేశవాసము, బంధువులు మొదలగువారితో విరోధము అను ఫలములు చెప్పబడెనుగాన విశేష ప్రయాసవలన కార్యము సఫలమగునని చెప్పవలెను.

ర కు రా

శ్లో ॥ దివాకర: కుజోరాహు స్స్వస్థానేపూజ్యతేసదా । జ్వరాది రోగనాశశ్చ భూమిలాభశ్చ లభ్యతే ॥ 1-3-8

తా ॥ రవి - కుజ - రాహువులు వచ్చెనేని స్వస్థానంబున పూజింపబడుట, జ్వరము మొదలగు రోగములు నశించుట, భూలాభము చెప్పబడెను గాన శుభఫలము.

ర బు శ

శ్లో ॥ భానుస్సౌమ్యస్తదామంద శ్శక్రస్యాపిశ్రియంహరేత్ । అంతేక్లేశం సమాయాతీ గచ్ఛంతి స్మాత్మబంధనమ్ ॥ 1-4-7

తా ॥ రవి - బుధ - శనులు వచ్చెనేని దేవేంద్రుని సంపత్తు వంటి సంపత్తు అయినను నశించును కొంతకాలమునకు కష్టములను చెంది బంధనములను పొందునని చెప్పబడెనుగాన మేలుగాదు.

ర గు శు

శ్లో ॥ సూర్యజీవభృగుర్యోగే భూలాభంచ ప్రియంయశః ।
సుఖాస్తిరాయురారోగ్య మైశ్వర్యం శుభమాప్నుయాత్ ॥ 1-5-6

తా ॥ రవి - జీవ - శుక్రులు వచ్చెనేని భూలాభము, ప్రియము, కీర్తి, సుఖము, ఆయువు, ఆరోగ్యము, ఐశ్వర్యము, శుభము అనుఫలములు చెప్పబడెనుగాన కార్యసిద్ధియగును.

ర శు గు

శ్లో ॥ మార్తాండ జీవ శుక్రాశ్చే స్మరణం రోగపీడనం । కుక్షిరోగవినాశశ్చ బంధునాశోశుభంతథా ॥ 1-6-5

తా॥ రవి-శుక్ర-బృహస్పతులు వచ్చెనేని మరణము, రోగపీడ, హృదయురోగము, బంధునాశనము, పరదేశవాసం,శుభము అను ఫలములు చెప్పబడెను గాన మొదట కష్టములను చెంది తుదకు శుభములనొందును.

ర శ బు

శ్లో ॥ ప్రభాకర శ్శనిస్సామ్యో మిత్రైస్సహ సుఖం లభేత్ । నష్టద్రవ్యంచ లభతే స్థిరకార్యం సమశ్నుతే ॥ 1-7-4

తా ॥ రవి - శని - బుధులు వచ్చెనేని మిత్రుల సహవాసము వలన సుఖము, పోయిన ధనము దొరుకుట, స్థిరమగు కార్యసిద్ధి కలుగుట అను ఫలములు చెప్పబడెను గాన మేలుకలుగును.

ర రా కు

శ్లో ॥ అర్కాహిభౌమసంయోగే దృశ్యతే వ్యాధిబంధనం । మనస్తాపోగమ: కార్యం తత్క్షణా దేవదర్శతి ॥ 1-8-3

తా ॥ రవి - రాహు - కుజులు వచ్చెనేని వ్యాధిబంధనము, మనస్సున విచారము, కార్యసిద్ధి అను ఫలములుగాన మొదట కష్టములను చెంది పిమ్మట శ్రేయస్సునొందుదురు.

చం ర ర

శ్లో ॥ హిమాంశు భాను సూర్యశ్చ స్వస్థానే పూజ్యతేసదా । ఈప్సితం సుఖసంపత్తి: పుత్రలాభశ్చ లభ్యతే ॥ 2-1-1

తా ॥ చంద్ర - రవి - సూర్యులు వచ్చెనేని స్వకీయనివాసంబున పూజింపబడుట, కార్యసిద్ధి సుఖమునొందుట, పుత్రలాభము అను ఫలములు గాన శుభముకలుగును.

చం చం రా

శ్లో ॥ చందుస్సోమస్తథారాహు స్సర్వసంపత్సమృద్ధయు । సువార్తారాజపూజ్యంచ విజయ శ్చైవలభ్యతే ॥ 2-2-8

తా ॥ చంద్ర - సోమ - రాహువులు వచ్చెనేని సర్వసంపత్తులు కలుగుట, మంచి వార్తవినుట, రాజపూజిత, విజయము అను ఫలములు గాన శుభము కలుగును.

చం కు శ

శ్లో ॥ చంద్రాంగారక మందాశ్చే ద్వినష్టం లభతేధనం ।
విజయస్సర్వసంపత్తిర్మిత్రలాభో శుభంతదా ॥ 2- 3 7

తా ॥ చంద్ర - కుజ - శనులు వచ్చినయెడల పోయినధనము దొరుకుట, సర్వత్రా జయము, సర్వ సంపత్తుల నొందుట, మిత్ర లాభము, శుభం అను ఫలములు గాన శుభమగును.

చం బు శు

శ్లో ॥ సుధాంశు స్సౌమశుక్రాశ్చే ద్వ్యాధి: క్షామభయంలభేత్ । భవేత్సజ్జన విద్వేషో హైన్యశ్చకలహం తథా ॥ 2-4-6

తా ॥ చంద్ర - బుధ - శుక్రులు వచ్చెనేని రోగము, క్షామము, సత్పురుషులతో విరోధము, నీచత్వము, కలహము అను ఫలములు గాన మేలు సంభవించదు.

చం గు గు

శ్లో ॥ సుధాంశుర్గురుజీవాశ్చ ధనధాన్యసమృద్ధయః । రాజపూజ్య మహాకీర్తి జ్ఞానబోధస్సుఖంతథా ॥ 2-5-5

తా ॥ చంద్ర - గురు - గురులు వచ్చిన యెడల ధనధాన్యలాభం, రాజపూజ్యత, కీర్తి లాభం, జ్ఞానలాభం, సుఖం మొదలగు ఫలములు చెప్పబడెనుగాన శుభం.

చం శు బు

శ్లో ॥ సుధాంశు శ్శుక్ర సౌమ్యశ్చ బంధుభిర్ద్వేషకారణం । అంతేసుఖమావాప్నోతి శోకభోగనివారణం ॥ 2-6-4

తా ॥ చంద్ర - శుక్ర - బుధులు వచ్చిన యెడల బంధువులతో విరోధము పిమ్మట రోగం, దుఃఖము మొదలగునవి నశించి సుఖమును పొందువాడగును.

చం శ కు

శ్లో॥ స్సోమస్సూర్యసుతో భౌమోధనలాభం ప్రియంయశ: । బంధుప్రీతి రతశ్చైవ మిత్రేణైవ సమాగమ: ॥ 2-7-3

తా॥ చంద్ర - శని - కుజులు వచ్చెనేని ధనలాభం, ప్రియం, కీర్తి, బంధువులయందు ప్రీతి, మిత్రలాభం మొదలగు ఫలములు గాన శుభం.

చం రా చం

శ్లో॥ సుధాంశురాహుచంద్రాంశ్చ పురారాజ భయంభవేత్ । పశ్చాద్రాజ్ఞ శ్చ సన్మానా దైశ్వర్యం లభతేనర: ॥ 2-8-2

తా॥ చంద్ర - రాహు - సుధాంశులు వచ్చిన యెడల ముందుగా రాజావమానము కలిగి పిమ్మట రాజసన్మానము వలన ఐశ్వర్యము కలుగునని ఉన్నదిగాన మొదట కష్టముకలిగి పిమ్మట సుఖము కలుగును.

కు ర రా

శ్లో ॥ యదాకుజార్క రాహుశ్చ బహులాభస్తథాభవేత్ । జయలాభో నృపాత్పూజా శుభం ప్రాప్నోతినిశ్చయః ॥ 3-1-8

తా ॥ కుజ - సూర్య - రాహువులు వచ్చెనేని విశేషలాభము, జయము, రాజులచే పూజింపబడుట, శుభము అను ఫలములు గాన మంచిది.

కు చం శ

శ్లో ॥ కుజ చంద్రార్కి సంయోగే ప్రస్థానే భయ ముచ్యతే । స్వస్థానే సుఖమాప్నోతి క్షేమం లాభం తథైవచ ॥ 3-2-7

తా ॥ కుజ - చంద్ర - శనులు వచ్చెనేని ప్రయాణము వెళ్ళినప్పడు భయమున్నూ, స్వకీయస్థానంబున సుఖమును క్షేమమును చెప్పబడెను గాన కొంతకష్టము, కొంత శుభము కలుగును.

కు కు శు

శ్లో॥ కుజభౌమసితైర్యోగేధనలాభం ప్రియంయశః । స్త్రీభిర్భోగశ్చ తేజశ్చ సర్వసౌఖ్య కరం తథా ॥ 3-3-6

తా॥ అంగారక - కుజ - శుక్రులు వచ్చెనేని ధనలాభం, ప్రియము, కీర్తి, స్త్రీసంభోగము, తేజస్సు, సర్వసౌఖ్యం ఫలములు గాన శుభము కలుగును.

కు బు గు

శ్లో॥ కుజస్సౌమ్యస్సురేజ్యశ్చనీచాశ్రయ రతోభవేత్ । స్వస్థానేసుఖమాప్నోతి క్షేమలాభం తథైవచ ॥ 3-4-5

తా॥ కుజ - బుధ - గురులు వచ్చెనేని నీచసేవచేయుట, స్వస్థానంబున సుఖము క్షేమలాభం ఫలములుగాన కొంతకాలము జరిగిన పిమ్మట మంచి కలుగును.

కు గు బు

శ్లో ॥ అంగారకోగురుస్సౌమ్యో సర్వశత్రు క్షయో భవేత్ । స్వస్థానే సుఖమాప్నోతి రాజపూజ్యంచ లభ్యతే ॥ 3-5-4

తా ॥ కుజ - గురు - బుధులు వచ్చెనేని శత్రునాశనము, స్వస్థానంబున సుఖము, రాజపూజ్యత ఫలములుగాన శుభము కలుగును.

కు శు కు

శ్లో ॥ భౌమోభృగు: కుజశ్చైవ రాజ్యలాభోధనాగమ: । భూలాభో వస్త్రలాభశ్చ పుత్రలాభస్తథైవచ ॥ 3-6-3

తా ॥ కుజ - శుక్ర - అంగారకులు వచ్చెనేని రాజ్యలాభం, ధనలాభం, భూలాభం, వస్త్రలాభం, పుత్రలాభం అను ఫలములు గాన శ్రేయస్కరము.

కు శ చం

శ్లో ॥ భౌమోమందస్సుధాంశుశ్చేత్కార్యహానిరనర్థకం । అతిక్లేశశ్చలభతే

మనస్తాపం భవేన్నర: ॥ 3-7-2

తా ॥ కుజ - శని - చంద్రులు వచ్చెనేని కార్యహాని, అనర్థము, మిక్కిలి కష్టము, మనస్తాపముగాన మంచిదికాదు.

కు రా ర

శ్లో ॥ మహీమానుస్సర్వభానూ లభతే చింతితంభవేత్ । బంధుపుత్రధన ప్రాప్తి: క్షేమలాభస్తథైవచ ॥ 3-8-1

తా ॥ అంగారక - రాహు - సూర్యులు వచ్చెనేని మనోరధసిద్ధి, బంధు, పుత్ర , ధనములను పొందుట క్షేమలాభం అను ఫలములుగాన శుభం.

బు ర శ

శ్లో ॥ బుధశ్చ భానుమందాశ్చ మిత్రతామవ గచ్ఛతి । ధనలాభశ్చవిజ్ఞేయో శత్రునాశస్తథైవచ ॥ 4-1-7

తా ॥ బుధ - సూర్య - శనులు వచ్చెనేని స్నేహలాభము, ధనలాభం, శత్రు

నాశనము ఫలములు గాన శుభం కలుగును.

బు చం శు

శ్లో ॥ బుధేందుసితసంయోగే అతీక్లేశోమహోద్భయం ।
బంధుపుత్రవిరోధశ్చ సంతాపో భవతి ధృవం ॥ 4-2-6

తా ॥ బుధ - చంద్ర - శుక్రులు వచ్చెనేని మిక్కిలి కష్టము, విశేషభయం, బంధువులు, పుత్రులు మొదలగువారితో విరోధము, పరితాపము మొదలగు దుష్టఫలములుగాన మేలుగాదు.

బు కు గు

శ్లో ॥ సౌమ్యాంగారక జీవాశ్చే దనేకశుభదర్శనం । స్వస్థానే సుఖమాప్నోతి క్షేమలాభంతథైవచ ॥ 4-3-5

తా ॥ బుధ - కుజ - గురులు వచ్చెనేని అనేక శుభములు కలుగుట స్వస్థానంబున సుఖము, క్షేమము శుభఫలములుగాన మేలుకలుగును.

బు బు బు

శ్లో ॥ సౌమ్యసౌమ్య బుధౌచ్చైవరాజపూజ్యం ధనాగమ: । సౌఖ్యంచకార్య సిద్ధిశ్చ లాభశ్చైవ పురస్థితం ॥ 4-4-4

తా ॥ మూడు పర్యాయములును బుధ గ్రహము వచ్చెనేని రాజగౌరవము ధనలాభం, సౌఖ్యము, కార్యసిద్ధి, సర్వలాభం అను ఫలములు గాన మేలు.

బు గు కు

శ్లో ॥ సౌమ్యజీవాంగారకాశ్చేద్రాజ్యలాభో ధనాగమ: స్వస్థానేపూజ్యతే లాభం స్థిరలాభశ్చ కథ్యతే ॥ 4-5-3

తా ॥ బుధ-కుజ-అంగారకులు వచ్చెనేని రాజ్యలాభం, ధనలాభం, స్వస్థానంబున పూజింపబడుట, భూమ్యాది స్థిరలాభం అనుఫలములు మేలు.

బు శు చం

శ్లో ॥ సౌమ్యశుక్రేందు సంయోగే ఆరోగ్యం ధనసంపద: । గమనే సుఖ

మాప్నోతి స్వస్థానేహాని కృద్భవేత్ ॥ 4-6-2

తా ॥ బుధ - శుక్ర - చంద్రులు వచ్చెనేని ఆరోగ్యము, ధనలాభము,ప్రయాణము వెళ్ళినప్పుడు సుఖం స్వస్థానంబున కష్టంబును ఫలములుగాన కొంచెము కష్టము కలిగి ఎక్కువ మేలు కలుగును.

బు శ ర

శ్లో ॥ సౌమ్యార్కి భానుసంయోగేధనోత్సాహవివర్ధనం । రాజపూజ్యంచ సౌఖ్యంచ మిత్రయోగశ్చ దృశ్యతే ॥ 4-7-1

తా ॥ బుధ - శని - సూర్యులు వచ్చెనేని ధనలాభం, ఉత్సాహం, రాజపూజ్యం, సౌఖ్యం, మిత్రలాభం అను ఫలములు గాన శుభం.

బు రా రా

శ్లో ॥ బుధ రాహుస్తథాసర్వ స్సహసా సర్వ సంపద: । స్వస్థానే కార్యసంపత్తి ర్గమనే బంధనం భవేత్ ॥ 4-8-8

తా ॥ బుధ - రాహు - తమో గ్రహములు వచ్చెనేని శీఘ్రముగా సంపత్తులునొందుట, స్వకీయ స్థానంబున కార్యసిద్ధి, పరదేశము వెళ్ళినప్పుడు బంధనము అను ఫలములుగాన మొదట మేలు కలిగి పిమ్మట కష్టము కలుగును.

గు ర శు

శ్లో ॥ గురుర్భానుర్దైత్యగురు ర్యాత్రాయాంనిష్ఫలంభవేత్ ।
మిత్రైసహావిరోధశ్చ అర్థహాని స్తథైవచ ॥ 5-1-6

తా ॥ గురు - సూర్య - శుక్రులు వచ్చెనేని ప్రయాణంబైన సమయంబున ఫలము సంభవింపకుండుటయు, మిత్రులతో విరోధం, ధనహాని అను ఫలములుగాన మేలు కలుగదు.

గు చం గు

శ్లో ॥ గురు చంద్ర సురేజ్యశ్చ మహాదుఃఖమవాప్నుయాత్ । ఆత్మార్థం

బంధువిద్వేషో సర్వకార్యవినాశనం ॥ 5-2-5

తా ॥ గురు - చంద్ర - బృహస్పతులు వచ్చెనేని మిక్కిలి దు:ఖము తనకు బంధువులకు విరోధము సమస్తకార్యములు చెడిపోవుట అను ఫలములుగాన మేలు కలుగదు.

గు కు బు

శ్లో ॥ గురుభౌమబుధాశ్చస్యుభర్నష్టద్రవ్యాగమోభవేత్ । రాజ్యలాభో మహోత్సాహో బ్రహ్మవిద్యార్థచింతనం ॥ 5-3-4

తా ॥ గురు - కుజ - బుధులు వచ్చెనేని పోయినసొమ్ము దొరుకుట, రాజ్యలాభము, విశేషసంతోషము, బ్రహ్మజ్ఞానవిచారణ అను ఫలములుగాన శుభము కలుగును.

గు బు కు

శ్లో ॥ గురు సౌమ్య కుజాశ్చైవ ఈప్సితస్య సమాగమ:। అతిస్నేహశ్చసౌఖ్యంచ

లభతేనాత్ర సంశయ: ॥ 5-4-3

తా ॥ గురు - బుధ - కుజులు వచ్చెనేని తలచిన కార్యము సిద్ధించుట, మిక్కిలి స్నేహము, సౌఖ్యము అను ఫలములు గాన మేలు కలుగును.

గు గు చం

శ్లో ॥ గురుజీవేందుసంయోగే గోత్రబంధు విరోధకృత్ । కార్యనాశశ్చ జాయేత స్థానభ్రష్టంచ జాయతే ॥ 5-5-2

తా ॥ గురు - బృహస్పతి - చంద్రులు వచ్చెనేని జ్ఞానులతోను, బంధువులతోను విరోధము, కార్యనాశనము, స్థానభ్రష్టము అను ఫలములు గాన మేలుకలుగదు.

గు శు ర

శ్లో ॥ గురుభార్గవ భానుశ్చ విద్యాలాభశ్చ సర్వదా । గురు ప్రతిష్ఠా సంపత్తి స్సర్వదా సుఖమాప్నుయాత్ ॥ 5-6-1

తా ॥ గురు - శుక్ర - సూర్యులు వచ్చెనేని విద్యాలాభము, గురుసేవ ఎల్లప్పడు సుఖమునొందుట అను ఫలములు చెప్పబడెను గాన మేలు కలుగును.

గు శ రా

శ్లో ॥ వాగీశ మంద రాహుశ్చ లభతే రాజ్య సంపద: । మిత్రలాభో నృపాత్పూజా స్థైర్యం లాభశ్చ సర్వదా ॥ 5-7-8

తా ॥ బృహస్పతి - శని - రాహువులు వచ్చెనేని రాజ్యలాభము, మిత్రలాభము, రాజపూజ్యత, స్థిరత్వం, లాభము అను ఫలములు గాన శుభము కలుగును.

గు రా శ

శ్లో ॥ జీవాహిమందసంయోగే శత్రుక్షయధనాగమౌ । అర్థలాభోభవేత్సౌఖ్యం మిత్రేణాపి సమాగమ: ॥ 5-8-7

తా ॥ బృహస్పతి - రాహు - శనులు వచ్చెనేని శత్రునాశనం, ధనలాభం, ప్రయోజనసిద్ధి, సౌఖ్యం, మిత్రలాభం అను ఫలములు గాన మేలు కలుగును.

శు ర గు

శ్లో ॥ శుక్రోభానుశ్చజీవశ్చ పుత్రలాభోధనాగమ: । మహత్సౌఖ్యంచభాగ్యంచ లభతేనాత్ర సంశయ: ॥ 6-1-5

తా ॥ శుక్ర - రవి - బృహస్పతులు వచ్చెనేని పుత్రలాభం, ధనలాభం, విశేషసౌఖ్యం, భాగ్యం అను ఫలములు గాన మేలు కలుగును.

శు చం బు

శ్లో ॥ శుక్రచంద్రబుధాశ్చస్యు శ్శత్రునాశోధనాగమ: । బంధువిద్వేషణం చైవ ధూమాగ్నేశ్చ ప్రవర్తనాత్ ॥ 6-2-4

తా ॥ శుక్ర - చంద్ర - బుధులు వచ్చిన యెడల శత్రునాశనము, ధనలాభము, బంధుద్వేషము, అగ్నిహోత్రస్పర్శ అను ఫలములు గాన మొదట

శుభము కలిగి పిమ్మట కష్టముకలుగును.

శు కు కు

శ్లో ॥ శుక్ర భౌమ కుజాశ్చైవ పుత్రలాభో ధనాగమ: । స్థానేస్థానరచ పూజ్యంచ పుష్పవృక్ష ప్రదర్శనం ॥ 6-3-3

తా ॥ శుక్ర - భౌమ - కుజులు వచ్చినయెడల పుత్రలాభము, ధనలాభము, ప్రతిస్థలంబున పూజింపబడుట, పుష్ప వృక్షదర్శనము ఫలములు గాన శుభము కలుగును.

శు బు చం

శ్లో ॥ కావ్యసౌమ్యేందు సంయోగే రాజ్య ప్రీతిర్ధనాగమ: । కార్యసిద్ధిశ్చ విజ్ఞేయో పూర్ణకుంభ ప్రదర్శనాత్ ॥ 6-4-2

తా ॥ శుక్ర - బుధ - చంద్రులు వచ్చినయెడల రాజ్యప్రీతి, ధనలాభము, కార్యసిద్ధి, పూర్ణకుంభ దర్శనము అను ఫలములుగాన శుభం కలుగును.

శు గు ర

శ్లో ॥ కావ్యజీవార్క సంయోగే సర్వకార్యంచ సిధ్యతి । భవేత్సుఖంచ కీర్తిశ్చ పూర్ణకుంభ ప్రదర్శనాత్ ॥ 6-5-1

తా ॥ శుక్ర - జీవ - సూర్యులు వచ్చినయెడల సర్వకార్యసిద్ధి, సుఖము, కీర్తి, పూర్ణకుంభదర్శనము అను ఫలములుగాన శుభము.

శు శు రా

శ్లో ॥ శుక్రద్వయం భుజంగశ్చ దేహపీడా పరాభవ: । విదేశగమనంచింతా భారస్తత్రాప్తిరేవచ ॥ 6-6-8

తా ॥ ఇద్దరు శుక్రులు - రాహువు వచ్చినయెడల దేహపీడ, పరాభవము, విదేశగమనము, చింత అను ఫలములుగాన శుభము కలుగదు.

శు శ శ

శ్లో ॥ శుక్రార్కిమంద సంయోగే ఉత్సాహో రాజ్యసంపద: । యాత్రాయా

మర్థలాభశ్చ లతామంటప దర్శనాత్ ॥ 6-7-7

తా ॥ శుక్ర - శని - రవిసుతులు వచ్చెనేని ఉత్సాహము, రాజ్యసంపద, ప్రయాణమునందు లాభము, పుష్పమంటపదర్శనము అను ఫలములుగాన శుభము కలుగును.

శు రా శు

శ్లో ॥ శుక్ర రాహుస్థితయుక్తౌ నృపపీడారణే తథా । విత్తనాశశ్చ భీతిశ్చ చండికాయాశ్చ దర్శనాత్ ॥ 6-8-6

తా ॥ శుక్ర - రాహు - భృగులు వచ్చెనేని చండీదేవి దర్శనము వలన యుద్ధమునందు రాజుల వలన భయం, ధననాశనం అను ఫలములుగాన మేలు కలుగదు.

శ ర బు

శ్లో ॥ యదిమంధార్కసౌమ్యశ్చ శత్రుపీడా పరాభవ: । దేశేసర్వార్థహానిశ్చ

బదరీవృక్ష దర్శనాత్ ॥ 7-1-4

తా ॥ శని - సూర్య - బుధులు వచ్చెనేని రేగుచెట్టు యొక్క దర్శనము వలన శత్రుపీడా, పరాభవము, సత్వసంపద నాశనము అను ఫలములుగాన మేలుకలుగదు.

శ చం కు

శ్లో ॥ మందేందు భూమిజ్ఞైర్యోగే యేనతేనజయస్సథా । పుత్రలాభోద్భవం చైవ రాజాసంపద మేవచ ॥ 7-2-3

తా ॥ శని - చంద్ర - కుజులు వచ్చెనేని ఏవిధముగానైనను జయము కలుగుట, పుత్రలాభము, రాజ్యసంపద అను ఫలములుగాన మేలుకలుగును.

శ కు చం

శ్లో ॥ మందభౌవేందు సంయోగే రాజపూజ్యోథనాగమః । భవేచ్చమహాతేర్లక్ష్మీస్స్వర్ణ కుంభ ప్రదర్శనాత్ ॥ 7-3-2

తా ॥ శని - కుజ - చంద్రులు వచ్చెనేని బంగారపు కుంభం దర్శనమగుట వలన రాజపూజ్యత, ధన లాభము, విశేష సంపద అను ఫలములుగాన శుభము కలుగును.

శ బు ర

శ్లో ॥ భవేన్మందజ్ఞ సూర్యేషు విద్యాసౌఖ్యం ధనంయశ: । హంతే మహద్భయం చైవ దేహజాడ్యంమనోవ్యధా ॥ 7-4-1

తా ॥ శని - బుధ - సూర్యులు వచ్చెనేని మొదట విద్యాసౌఖ్యం, ధనము, కీర్తి, పిమ్మట విశేష భయము, దేహపీడ, మనోవ్యధ అను మిశ్రమ ఫలములు గాన మొదట శ్రేయస్సు పిమ్మట కష్టము కలుగును.

శ గు రా

శ్లో ॥ మందజీవభుజంగేషు పుత్రలాభోధనాగమ: । యోషిత్సంగంచ లభతే క్షీరసాగరదర్శనాత్ ॥ 7-5-8

తా ॥ శని - గురు - రాహువులు వచ్చేనేని సముద్ర దర్శనమువలన పుత్రలాభము, ధనలాభము, స్త్రీసంభోగము అను ఫలములు గాన శుభము కలుగును.

శ శు శ

శ్లో ॥ శనిశుక్రార్కి సంయోగే స్వస్థానేచ సుఖంయశః। గమనేకలహం వ్యాధి మనశ్చింతా భవేద్ధ్రువం ॥ 7-6-7

తా ॥ శని - శుక్ర - సూర్యపుత్రులు వచ్చేనేని స్వస్థానంబున సుఖము, కీర్తి, పరదేశవాసమున కలహము, వ్యాధి, మనస్సునచింత అను ఫలములు గాన మొదట శ్రేయస్సు పిమ్మట కష్టము కలుగును.

శ శ శు

శ్లో॥ మందార్కి శుక్రసంయోగే స్వస్థానేచ సుఖంయశః। గమనేకలహం నిత్యం ఉపరాగప్రదర్శనాత్ ॥ 7-7-6

తా ॥ శని - రవిసుత - శుక్రులు వచ్చెనేని స్వస్థానంబున సుఖం, కీర్తి, గ్రహణ దర్శనము వలన ప్రయాణంబున కలహం అను ఫలములు గాన మొదట శ్రేయస్సు కలిగి పిమ్మట కష్టము కలుగును.

శ రా గు

శ్లో ॥ మందాహిగురుసంయోగే శుభస్థైర్యం సుభోదయం ।
గమనేభూషణంయాంతి పుత్రలాభో భవేన్నృణాం ॥ 7-8-5

తా ॥ శని - రాహు - గురులు వచ్చెనేని శుభము, స్థిరము, సుఖము, లాభము, ప్రయాణంబున సౌఖ్యం, పుత్రలాభము అను ఫలములుగాన శ్రేయస్సు కలగును.

రా ర కు

శ్లో ॥ రాహుర్భాను కుజేషుశ్చా ద్రాజ్య లాభోధనాగమః । స్థానేస్థానేషు
పూజ్యంతే గీర్వాణాగమదర్శనాత్ ॥ 8-1-3

తా ॥ రాహు - సూర్య - కుజులు వచ్చెనేని రాజ్యలాభము, ధనలాభము, ప్రతిస్థానంబున పూజింపబడుట, గీర్వాణ శాస్త్రలాభము అను ఫలములుగాన మేలు కలుగును.

రా చం చం

శ్లో ॥ రాహుచంద్రేందు సంయోగే యాత్రాసిద్ధిర్ధనాగమ: । స్నేహవృద్ధిశ్చ భవతి శంఖచక్రప్రదర్శనాత్ ॥ 8-2-2

తా ॥ రాహు - చంద్ర - సోమ గ్రహములు వచ్చెనేని శంఖచక్ర దర్శనము వలన యాత్రాకార్యసిద్ధి, ధనలాభము, స్నేహవృద్ధి అను ఫలములుగానమేలు.

రా కు ర

శ్లో ॥ రాహు మంగళ భానుశ్చ ఉదయో మంగళోత్సవ: । సర్వశత్రుజయాపత్తి ర్దేవేంద్రర్శప్రదర్శనాత్ ॥ 8-1-3

తా ॥ రాహు - కుజ - సూర్యులు వచ్చెనేని దేవతాదర్శనము వలన వృద్ధి

శుభములు, సమస్తశత్రునాశనము అనుఫలములుగాన శ్రేయస్సుకలుగును.

రా బు రా

శ్లో ॥ రాహుసౌమ్యభుజంగేషు శత్రునాశో ధనాగమ:। కార్యసిద్ధిశ్చ భవతి పూర్ణచంద్ర ప్రదర్శనాత్ ॥ 8-4-8

తా ॥ సర్ప - బుధ - రాహువులు వచ్చెనేని సంపూర్ణ చంద్రదర్శనము వలన శత్రునాశనము, ధనలాభము, కార్యసిద్ధి అను ఫలములుగాన మేలు.

రా గు శ

శ్లో ॥ భుజంగ జీవ మందేషు తేజోవిజయ వృద్ధయ:। రాజపూజాభవే త్సౌఖ్యం మహాలక్ష్మీ ప్రదర్శనాత్ ॥

తా ॥ రాహు - బృహస్పతి - శనులు వచ్చెనేని లక్ష్మీ సందర్శనము వలన తేజస్సు, విజయము, రాజపూజ్యత, సౌఖ్యము అను ఫలములు గాన మేలుకలుగును.

రా శు శు

శ్లో ॥ రాహుశుక్ర సితేషుశ్చాత్ వర్ధతాకార్యనాశనం । శత్రుపీడాచ భవతి మహామేరు ప్రదర్శనాత్ ॥ 8-6-6

తా ॥ రాహు - భృగు - శుక్రులు వచ్చెనేని పర్వత దర్శనము వలన కార్యనాశనము, శత్రుపీడ అను ఫలములుగాన మేలు కలుగదు.

రా శ గు

శ్లో ॥ రాహుర్మంద గురుశ్చైవ యాత్రాయార్థ ఫలంలభేత్ । పశ్చాత్క్రమేణ సౌఖ్యంచ నష్టద్రవ్యాగమస్తథా ॥ 8-5-7

తా ॥ రాహు - శని - గురులు వచ్చెనేని ప్రయాణంబున ధనలాభము, క్రమముగా సౌఖ్యం, పోయిన ద్రవ్యము దొరకుట అను ఫలములు గానమేలు కలుగును.

రా రా బు

శ్లో ॥ స్వర్గానురాహుసౌమ్యాశ్చ ధనలాభో భవేత్సుఖం ।
గనునేరాజపూజ్యంచ పూర్ణకుంభ ప్రదర్శనాత్ ॥ 8-8-4

తా ॥ రాహు - భుజంగ - బుధులు వచ్చెనేని నిండుకుండ దర్శనము వలన ధనలాభము, సుఖం, ప్రయాణంబున రాజపూజ్యత అను ఫలములు గాన మేలు కలుగును.

గ్రంథం సంపూర్ణం.

---

ib
KACHARAGADLA
COMPANY

మా వద్ద లభించు ఇతర ప్రశ్న గ్రంథములు ----------

1.మానసికలకోటాప్రశ్నఫలచింతామణి(మనోగతప్రశ్నోత్తరదర్శిని)
2. శ్రీరామప్రశ్న (అ-భ-య-ద ప్రశ్నలు)
3. ఆంజనేయప్రశ్న(బాల,దేవత,షోడశప్రశ్నచక్రములతో)
4. ఓడ్రప్రశ్న (అనేకప్రశ్నచక్రములతో)
5. నందికేశ్వరప్రశ్న-పాచకప్రశ్న(గ్రంథద్వయము)
6. కేరళప్రశ్న (పశుప్రశ్నతో)
7. నవగ్రహచింతామణి (గవ్వలప్రశ్న శాస్త్రము)
8. పంచపక్షిప్రశ్నశాస్త్రము (అనుకుక్కుటశాస్త్రము, కోడిపందెములకు)
9. ప్రశ్నదర్శిని (ఆరూఢప్రశ్న)
10.ప్రశ్నమార్తాండము (వరాహమిహిరప్రోక్తము)
11. భార్గవప్రశ్న (ఆరూఢప్రశ్నప్రకరణము)

10.వాక్యప్రశ్నసారము(జ్యోతిషప్రశ్నశాస్త్రము)మొదలైనగ్రంథములుకలవు.

మావద్ద-----
స్మార్త, వైదిక గ్రంథములు
జ్యోతిష గ్రంథములు
ముహూర్త గ్రంథములు
పురాణోక్త గ్రంథములు
సిద్ధాంత గ్రంథములు
ధర్మశాస్త్ర గ్రంథములు
వాస్తు గ్రంథములు
ఆధ్యాత్మిక (పురాణ) గ్రంథములు
వ్రతకల్పములు

మొదలైన ఇతర గ్రంథములు కూడా లభించును.

కోరినవారికి మా కేటలాగ్ ఉచితముగా పంపబడును.

సంప్రదించవలసిన అడ్రస్ ---

క్రృష్ణా ఏజెన్సీస్ , విజయవాడ.

సెల్. 9246411614, 9581045020.

....ఇంకనూ మా వద్ద లభ్యమగు ప్రశ్నగ్రంథములు

- ★ పాచక ప్రశ్న
- ★ ఓడ్ర ప్రశ్నలు
- ★ బిందు ప్రశ్న
- ★ లకోటా ప్రశ్న
- ★ ప్రశ్నదర్శిని
- ★ శ్రీరామ ప్రశ్న
- ★ ఆంజనేయ ప్రశ్న
- ★ ప్రశ్న మార్తాండం
- ★ భీమకవి ప్రశ్నలు
- ★ భీమకవి ప్రశ్నలు
- ★ వాక్య ప్రశ్నసారము
- ★ జినేంద్ర మాలాప్రశ్న శాస్త్రము
- ★ పంచ పక్షి ప్రశ్న శాస్త్రము (కోడి పందెములకు)
- ★ నవగ్రహ చింతామణి (గవ్వల ప్రశ్న)

.... మొదలైనవి

కోరిన వారికి మా కేటలాగు ఉచితంగా పంపబడును

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : కృష్ణా ఏజెన్సీస్ విజయవాడ సెల్ : 9246411614, 9581045020